## ప్రతి ఒక్కరూ భగవద్గీతను ఆచరించాలి

■ పెద్దశంకరంపేట, డిసెంబర్14 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక గ్రంథం భగవద్గీతను చదివి, నిజ జీవితంలో అనుసరించాలని సర్పంచ్ అలుగుల సత్యనారాయణ సూచించారు. గురువారం పట్టణంలోని సరస్వతీ శిశుమందిరంలో ఇస్కాన్ టెంపుల్ అత్తాపూర్ ఆధ్వర్యంలో భక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే రామాయణం, భగవద్గీత చదివితో క్రమశిక్షణ, దేశభక్తి అలవరుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు వీరప్ప, హిందూ సంఘాల బాధ్యులు సీతా రామరావు, జైహింద్‌రెడ్డి, శ్రీహరి, శ్రావణ్, సతీశ్‌గౌడ్, సర్వేశ్వర్, గాండ్ల సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణ

■ రామాయంపేట, డిసెంబర్ 14 : పట్టణంలోని హనుమాన్ దీక్షధారులు ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణకు గురువారం ఊరేగింపు నిర్వహించారు. గురుస్వామి బక్కన్నగారి లాలాగౌడ్, వీహెచ్‌పీ నాయకులు పబ్బ సత్యనారాయణ, శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి చిత్రపటంతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళాలు సేకరించారు. సుమారు వంద మంది భక్తులు మహంకాళి, రాజేంద్రనగర్ మార్కెట్లలో విరాళాలు సేకరించారు. మెదక్ వెళ్లే రోడ్డులో హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళాలు సేకరిస్తున్నట్లు గురుస్వామి లాలాగౌడ్ తెలిపారు.

## విద్యార్థులకు ఉచితంగా విల్లు విద్య

■ రామాయంపేట, డిసెంబర్ 14 : కళాశాల, పాఠశాలల విద్యార్థులకు యువజ్యోతి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా విల్లు విద్య నేర్పిస్తున్నట్లు గురువారం క్లబ్ నిర్వాహకుడు, ఫుట్‌బాల్ అసోషియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొంతల సత్యనారాయణ తెలిపారు. రామాయంపేటలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో విల్లు విద్యను విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఉచితంగా నేర్పిస్తున్నట్లు తెలిపారు. విల్లు విద్య నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధం లేదని సత్యనారాయణ తెలిపారు.

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

■ చిలిపిచెడ్, డిసెంబర్ 14 : మండలంలోని రైతులు రైతు బంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని చిలిపిచెడ్, చిట్కుల్ క్లస్టర్ ఏఈవోలు భూపాల్, రమ్య సూచించారు. రైతులు తమ దరఖాస్తులను చిలిపిచెడ్, చిట్కుల్ క్లస్టర్‌లో అందజేయాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా భూములు కొన్నవారితోపాటు రైతబంధు సాయం అందని రైతులు స్థానిక ఏఈవోకు దరఖాస్తు పత్రాలను అందజేయాలని సూచించారు. దరఖాస్తుతో పట్టా పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ పత్రాలను జత చేయాలన్నారు.

## అయ్యప్పస్వామి పడిపూజ

■ నిజాంపేట, డిసెంబర్ 14: మండలంలోని నస్కల్ గ్రామంలో నరేందర్‌గౌడ్‌స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఉత్సవాల్లో గురుస్వాములు భీమయ్య, శ్రీనివాస్‌గౌడ్, లింగంగౌడ్, ఎర్రగౌడ్, స్వామిగౌడ్, రాజాగౌడ్, అరవింద్‌గౌడ్, రంజిత్‌గౌడ్, నరేందర్‌గౌడ్, రమణ, రామచంద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 16న రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం

■ పెద్దశంకరంపేట, డిసెంబర్ 14 : మండలకేంద్రంలో ఈ నెల 16న విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు నర్సింహులు గురువారం ప్రకటనలో తెలిపారు. 17న పెన్షనర్ డే పురస్కరించుకొని ముందుగా విశ్రాంత ఉద్యోగుల సమావేశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## కళాశాల, దవాఖాన ఏర్పాటు చేయాలి

■ పెద్దశంకరంపేట, డిసెంబర్ 14 : పట్టణంలో 30 పడకల ప్రభుత్వ దవాఖాన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి గురువారం సర్పంచ్ అలుగుల సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. పట్టణంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి, చదువుకుంటున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. సీఎం సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.

## చెరువులో పడి యువకుడు మృతి

■ చేగుంట, డిసెంబర్ 14 : సోదరుడి దశదిన కర్మలో ఓ యువకుడు కాలు జారి చెరువులో పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. చేగుంట మండలకేంద్రానికి చెందిన బక్కని రమేశ్(25) సోదరుడు మహేశ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం మహేశ్ దశదిన కర్మ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు చెరువులో స్నానాలకు చేయడానికి వెళ్లారు. స్నానం చేస్తుండగా రమేశ్ ప్రమాదవశత్తు కాలు జారి చెరువులో పడి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్ల చేగుంట ఎస్సై హరీశ్‌గౌడ్ తెలిపారు.

# ఓటరు నమోదు ప్రారంభం

- యువతగా పేర్లను నమోదు చేసుకోవాలి
- అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి
- రెండు చోట్ల ఓట్లు ఉన్నవారితోపాటు మృతి చెందినవారి పేర్లను తొలిగించాలి
- ఆర్డీవోలు శ్రీనివాస్, అంబదాస్ రాజేశ్వర్
- తహసీలార్లు, బీఎల్వోలతో సమావేశం

వెల్దుర్తి/ నిజాంపేట, డిసెంబర్ 14 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని బీఎల్వోలకు నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. గురువారం వెల్దుర్తి తహసీల్ కార్యాలయంలో బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఓటర్ల నమోదుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, జనవరి 2024 వరకు 18 ఏండ్లు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా పేర్లను నమోదు చేయాలని, ఓటర్ల జాబితా పరిశీలించి, రెండుచోట్ల ఓట్లు ఉన్నావారితోపాటు మృతి చెందిన ఓటర్ల పేర్లను తొలిగించాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై వచ్చే దరఖాస్తులను పరిశీలించి, సవరించాలని వివరించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహించరాదని, పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించాలని బీఎల్వోలను ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్, ఆర్ఐ, బీఎల్వోలు పాల్గొన్నారు.

**ఓటుహక్కు నమోదు చేసుకోవాలి**

జనవరి 1, 2024 నాటికి 18 ఏండ్లు నిండనున్న యువతీయువకులు విధిగా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ తెలిపారు. నిజాంపేట తహసీల్ కార్యాలయంలో బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. రానున్న ఎలక్షన్ల నేపథ్యంలో యువత బీల్వోలకు తగిన వివరాలు అందించి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో మార్పులను మార్చుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్, బీఎల్వోలు ఉన్నారు.


నిజాంపేట : బీఎల్వోలతో మాట్లాడుతున్న ఆర్డీవో అంబదాసు రాజేశ్వర్

# కొత్తపల్లిలో నిధులు గోల్‌మాల్

- రూ. 3.98 లక్షలు డ్రా చేసినట్లు ఉపసర్పంచ్ ఫిర్యాదు
- విచారణ చేపట్టిన డీఎల్పీవో సతీశ్‌కుమార్
- డీపీవోకు నివేదిస్తామన్న డీఎల్పీవో


విచారణ అనంతరం బయటకు వస్తున్న డీఎల్పీవో సతీశ్‌కుమార్

పాపన్నపేట, డిసెంబర్ 14 : మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిధులను బినామీ సంతకంతో డ్రా చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఉప సర్పంచ్ బైండ్ల అంజలి ఇచ్చిన ఫిర్యాదుతో గురువారం మెదక్ డీఎల్పీవో సతీశ్ కుమార్ విచారణ చేపట్టారు. ఉప సర్పంచ్ అంజలి తెలిపిన వివరాలు... కొత్తపల్లి ఉప సర్పంచ్‌గా బైండ్ల అంజలి ఎన్నికల్లో ఎన్నికయ్యారు. 2018 నుంచి 2022 మార్చి వరకు పంచాయతీ నిధుల మంజూరుపై అంజలికి చెక్ పవర్ ఉన్నది. అప్పట్లో వచ్చిన ఫిర్యాదుతో అంజలిని తొలిగించి మరో వార్డుసభ్యుడు సోమశేఖర్‌కు అప్పజెప్పారు. కాగా, అక్టోబర్ 2022లో ఉపసర్పంచ్‌గా అంజలికి తిరిగి జాయింట్ చెక్ పవర్ ఇచ్చారు. అప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ ఉపసర్పంచ్‌గా తన డిజిటల్ సిగ్నిచెర్ అప్‌లోడ్ చేయకుండానే సోమశేఖర్ సంతకంతో సుమారు రూ.3.98 లక్షల నిధులు డ్రా చేశారని అంజలి ఆరోపించారు. ఈ మేరకు అధికారులు డిజిటల్ చెక్కులు జనరేట్ చేశారని, ఆర్టీఐలో దరఖాస్తు చేయగా, తనకు నిజం తెలిసిందన్నారు. అక్రమంగా నిధులు డ్రా చేసిన సర్పంచ్ జగన్నాథం, కార్యదర్శి రాఘవేందర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఉప సర్పంచ్ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. అంజలి ఫిర్యాదుతో డీఎల్పీవో సతీశ్‌కుమార్ స్థానిక ఎంపీవో లక్ష్మీకాంత్‌రెడ్డితో కలిసి గురువారం విచారణ చేపట్టారు. విచారణ నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి ఇవ్వనున్నట్లు డీఎల్పీవో సతీశ్‌కుమార్ తెలిపారు.

## క్రిస్మస్ బందోబస్తుపై పోలీసుల పరిశీలన


చర్చి ప్రాంగణంలోని పరిసరాలను పరిశీలిస్తున్న పోలీసులు

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 14ః ఈనెల 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మెదక్ చర్చిలో పోలీస్ బందోబస్తుపై మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, ఏఆర్ డీఎస్పీ రంగనాయక్‌లు గురువారం చర్చితో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చర్చికి వచ్చే భక్తులు, పర్యాటకులకు వసతుల కల్పన, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై చర్చి కమిటీ సభ్యులతో చర్చించారు. వారి వెంట మెదక్ పట్టణ, రూరల్ సీఐలు వెంకటేశ్, రాజశేఖర్‌లు ఉన్నారు.

## వరి నారు మడుల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

రామాయంపేట, డిసెంబర్ 14 : రైతులు వరినారు మడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, అప్పుడే తెగుళ్లను నివారించవచ్చని వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు(ఏడీఏ) వసంత సుగుణ సూచించారు. గురువారం రామాయంపేట శివారులోని వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ వసంతసుగుణ మాట్లాడుతూ.. చలి ఎక్కువగా ఉన్నందున నారుమడికి సాయంత్రం వేళల్లో నీటిని తీసివేసి మధ్యాహ్నం వేళల్లో నీటిని పారించాలన్నారు. నారు ఆరోగ్యంగా పెరగడానికి కిలో యూరియాతోపాటు జీవ ఎరువులను కలిసి మిశ్రమంగా మార్చి చల్లాలని సూచించారు. కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించడానికి 10 నుంచి 15రోజుల నారుమడుల్లో కార్బోప్యూరాన్ 3జీ గుళికలను చల్లాలని, నాట్లు వేసే ముందు నారు వేర్లను క్లోరిఫైరిపాస్ మందు నీటిలో ముంచి నాట్లు వేయాలని వివరించారు. వ్యవసాయాధికారుల సూచనలను ప్రతి రైతు పాటించాలన్నారు. ఏడీఏ వెంట ఏఈవోలు సాయికృష్ణ, రాజు, రైతులు ఉన్నారు.

# రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌గా తొడుపునూరి రాజు

చేగుంట, డిసెంబర్ 14 : తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌గా మెదక్ జిల్లా చేగుంట పట్టణానికి చెందిన తొడుపునూరి రాజుతో పాటు మరో ఐదుగురు ఎన్నికయ్యారు. సికింద్రాబాద్‌లోని మార్కెట్ సైట్ శివాజీ నగర్‌లో గురువారం ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు ఆయుష్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి హరిచందన ఆధ్వర్యంలో జరిగాయి. మెదక్ జిల్లా చేగుంటకు చెందిన రాజు, బి.సుధాకర్, నిజామాబాద్‌కు చెందిన సి.పరమాత్మ, నల్గొండ నుంచి ఎం.వినోద్, పెద్దపల్లి నుంచి ప్రమోద్, నిర్మల్ నుంచి నాగసాయికేశ్, వికారాబాద్ నుంచి ఆరుగురు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యులకు ఐఏఎస్ అధికారి హరిచందన నియమాక పత్రాలు అందజేశారు.

**చేగుంటలో రాజుకు గజమాలతో సన్మానం...**

రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌గా ఎన్నికైన రాజు దంపతులను చేగుంటలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులు సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మంచికట్ల వెంకటరమణ, అయిత రఘురాములు, గోవింద్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, శేఖర్, లక్ష్మణ్, సత్యం,కృష్ణమూర్తి, గణేశ్, శ్రీను, ప్రకాశ్, శేషాచారి, భాస్కర్ ఉన్నారు.


కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన రాజు, సుధాకర్, పరమాత్మ తదితరులు


చేగుంటలో రాజు దంపతులను గజమాలతో సన్మానిస్తున్న కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులు

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT MEDAK**

**O.S. No. 1282 OF 2022**

BETWEEN:
Gonguluri Yesumani ...Plaintiff
AND
1. The Tahsildar, Medak Mandal, Medak District.
2. To whom so ever it may concern ...Respondents/Defendants

**NOTICE**

To
The Public in General

The public in general are hereby noticed that the plaintiff herein namely Gonguluru Yesumani W/o. Shivaiah, D/o. Lingampally Pochaiah have filed a civil suit for declaration vide OS No. 1282 of 2022 on the file of Hon'ble Principal Junior Civil Judge Court at Medak are to declare that the plaintiff as Legal heir of the deceased Lingampally Pochaiah S/o. Shivaiah respectively who died on 21-05 2006 and also to direct the Tahsildar Medak Mandal to update the name of plaintiff in the revenue records in respect of agriculture land in Sy, No. 87/15 Adm. Ac. 1-00 Gts situated Medak Town & District.
Since the case is coming for hearing on **22-01-2024 for hearing**, all concern and anybody having any objection with regard the above declaration suit on the file of the Hon'ble Principal Junior Civil Judge Court at Medak vide O.S. No. 1282 of 2022 are to present either by person or through advocate at the concern court on **22-01-2024** by **10.30 AM,** and if no such presence the case will be adjudicated.
Hence this notice.

// BY THE ORDERS OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDAK //

**Sd/- M. RAJARAM**
ADVOCATE
COUNSEL FOR PLAINTIFF
Medak-502110

Place: Medak
Date: -12-2023

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
**NT-314474**

**CHANGE OF NAME**

★ **I, Vuradi Srinivas, S/o. Vuradi Badraiah,** R/o. H.No. 2-1-174/1, N.G.O's Colony, Zahirabad Town & Mandal, Sangareddy District, T.S. In my Passport bearing No. J7864752, my Surname wrongly mentioned as Yooradi instead of Vuradi. Correct surname is Vuradi
**NT-320566**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.